# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 148 | శనివారం | 09 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



## పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దు

**కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



8లో



# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు



**సవ్యసాచిలా రేవంత్ రెడ్డి**

**హామీలు అమలు చేసేలా వ్యూహాలు**

**గత పాలనను తలదన్నేలా నిర్ణయాలు**

**అంతర్గత, బాహ్య శత్రువులపై ప్రత్యేక నిఘా**

**అసెంబ్లీలో అడుగు పెట్టిన ఎమ్మెల్యేలు**

**ప్రమాణ స్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ**



వివరాలు 2లో..

రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వంపై ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు ఉంటాయని ఆశపడిన రాష్ట్ర ప్రజలు గత పాలకుల చేతిలో భంగ పాటుకు గురయ్యారు. దీంతో ఒక్కటైన ప్రజానీకం రాష్ట్రంలో మార్పు కోరుకున్నారు. అయితే కొత్త ప్రభుత్వం ఎదుట సమస్యల సవాళ్లున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ గత పాలనను తలదన్నేలా ముందుకు సాగాలి. ప్రజల ప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. ఇటు అంతర్గత, అటు బాహ్య శతృవులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి. ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీలను ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. పాలనలో కఠినంగా, నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలు అమలు చేసేలా వ్యూహాలు రచించాలి. ప్రధానంగా కేసీఆర్‌ను ధైర్యంగా విమర్శిస్తూ.. కేసులను ఎదుర్కోవడం ఆషామాషీ వ్యవహారం కాదు. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడంతోపాటు ప్రజా పాలన అందించాలంటే సీఎం రేవంత్ రెడ్డి సవ్యసాచిలా అవతారమెత్తాల్సిన అవసరం ఉంది.- వరంగల్ వాయిస్ ప్రతినిధి

## మా సమస్యలపై చర్చించండి

**ఎంపీకి గ్రామీణ తపాల ఉద్యోగుల వినతి**



8లో..



2 లో..

## ఫిర్యాదులు చేయండి.. తక్షణమే స్పందిస్తాం

**వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**

## ఆర్టీసీ బస్సుల్లో.. మహిళలకు ఉచిత ప్రయాణం

**జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్లు**

**హర్షం వ్యక్తం చేసిన పలువురు**



8లో..

# కొత్త ప్రభుత్వంపై..
# కోటి ఆశలు



- సవ్యసాచిలా రేవంత్ రెడ్డి
- హామీలు అమలు చేసేలా వ్యూహాలు
- గత పాలనను తలదన్నేలా నిర్ణయాలు
- అంతర్గత, బాహ్య శత్రువులపై ప్రత్యేక నిఘా
- అసెంబ్లీలో అడుగు పెట్టిన ఎమ్మెల్యేలు
- ప్రమాణ స్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు 11మంది మంత్రులుగా గతంలోనే ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ శనివారం ఎమ్మెల్యేలుగా అందరిచేతా ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వారంతా అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే మొత్తం 119 ఎమ్మెల్యేలుండగా 18మంది ప్రమాణ స్వీకారోత్సవానికి గైర్హాజరయ్యారు. ప్రమాణస్వీకారం చేయని వారిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కేసీఆర్, మహేశ్వర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, కడియం శ్రీహరి, కేటీఆర్, వెంకట రమాణారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, పద్మారావు, పైడి రాకేశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాల్వాయి హరీశ్ బాబు, పాయల్ శంకర్, రామారావు పవార్, రాజాసింగ్ ఉన్నారు.

## కత్తిమీద సాము..

తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డికి ఆ పదవి కత్తివిరీద సాము లాంటిదే. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. ప్రాంతీయ పార్టీ అయివుంటే..పరిస్థితి పరోలా ఉంటుంది. కాంగ్రెస్‌లో ఇప్పటి వరకు ఒక్క రాజశేఖర్ రెడ్డి మాత్రమే స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించారని చెప్పవచ్చు. అన్నింటికి మించి కాంగ్రెస్‌లో ఇప్పుడు రేవంత్ తమ పార్టీ నేత కాదన్న ఆత్మన్యూనత నేతల్లో బలంగా నాటుకుంది. ఎందుకంటే టీడీపీనుంచి వచ్చి తెలంగాణ కాంగ్రెస్‌లో పార్టీ పగ్గాలు పట్టి సీఎంగా బాధ్యతలు చేపట్టడం కొందరికి ఇప్పటికీ మింగుడు పడని విషయంగానే ఉంది. అయితే ఇప్పుడు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన వారే కాకుండా...బయట ఉన్నవారు కూడా కాంగ్రెస్‌ను బలంగా ప్రజల్లో తీసుకుని వెళ్లగలిగే సత్తా లేనివారనే చెప్పవచ్చు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచే సత్తా రేవంత్ రెడ్డి తప్ప మరెవరికి లేదన్నది అందరికీ తెలిసిన విషయమే.

## ఆయనే హైకమాండ్..

బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడంతో అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేదు. గత ప్రభుత్వంలో మంత్రులు కూడా నోరు మెదిపేందుకు అవకాశం లేదు. మాట్లాడమన్నప్పుడే మాట్లాడాలి. రమ్మన్నప్పుడే వచ్చేవారు. ప్రగతిభవన్‌కు ఎప్పుడూ నేరుగా ప్రవేశార్హత లేదు. ఇది ఓ దొరల రాజ్యాంగా చలామణి అయ్యింది. అందుకే కేసీఆర్‌కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అయితే ప్రాంతీయ పార్టీ అయిన కేసీఆర్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు తేడా ఉంటుంది. ఇకపోతే కాంగ్రెస్ అధిష్టానంలో కూడా మార్పు వచ్చిందనే చెప్పవచ్చు. గతంలో మాదిరిగా రాష్ట్రాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం లేదు.

## కాంగ్రెస్‌లో స్వేచ్ఛ..

కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డికి అటు మంత్రుల నుంచి ఇటు హైకమాండ్ నుంచి కూడా సూచనలు, సలహాలు వస్తూంటాయి. మంత్రులంతా ఒత్తిడితెచ్చి ఇలా జరగాలని కోరే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ఉంటుంది. ముఖ్యంగా మంత్రుల విషయంలో రేవంత్ రెడ్డి ఎన్నో సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఎందుకంటే కేబినెట్‌లో రేవంత్ కోరుకున్న వారే కాదు.. హైకమాండ్ చాయిస్‌గా పదవులు పొందిన వారు ఉన్నారు. వారికి రేవంత్ అత్యున్నత స్థాయిలో కూర్చోవడం ఇష్టం లేదు. అందుకే చికాకు పెట్టడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూ ఉంటారనడంలో సందేహం లేదు. ఇక్కడే రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హావిరీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు.




## దూసుకుపోవాలి..

మరో నాలుగు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయి. అంతకుముందే పంచాయతీ ఎన్నికలు ఉన్నాయి. వీటిల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకుపోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. కేబినెట్‌లో సీనియర్లను సమన్వయం చేసుకోవడంతో పాటు ప్రజలకు భరోసా కల్పించేలా ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ముఖ్యంగా కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డికి స్వేచ్ఛ ఇవ్వాలి. అలాగే మంత్రులపై ఆంక్షలు పెట్టాలి. తెలంగాణ మంత్రివర్గంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహా అనేక మంది సీనియర్లు చేరారు. వీరంతా పాలనానుభవం ఉన్నవారే కావడం విశేషం. అయితే మారిని పరిస్థితుల్లో వీరు కూడా తమ విధానాలు మార్చుకోవాల్సి ఉంటుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలో రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొన్నారు. ఘోర పరాజయం పాలయ్యారు. తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలనూ కాపాడుకోలేకపోయారు. అందుకే ఈ సారి హైకమాండ్ రేవంత్‌లో డైనమిజాన్ని చూసి పగ్గాలు అప్పగించింది. అందుకు తగ్గట్టుగానే రేవంత్ రెడ్డి తన సత్తాచాటారు. అందుకే కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఆయనకే పీఠం అప్పగించింది. రేవంత్ రెడ్డిని సీఎంగా వ్యతిరేకించే వాళ్లు ఇప్పుడు కేబినేట్‌లో ఉన్నారు. రేవంత్ రెడ్డిని చికాకు పెట్టడం చేస్తే ప్రజలు కూడా వారిని గమనిస్తుంటారని గుర్తించాలి. ఎందుకంటే కేసీఆర్‌కు వ్యతిరేకంగా ప్రజాపాలన కోరుకున్నవారు కాంగ్రెస్‌కు పగ్గాలు అప్పగించారు. ఇక్కడ రేవంత్ కావచ్చు.. ఆయన మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. కాంగ్రెస్‌లో ఉన్న ఈ సంస్కృతిపై రేవంత్ రెడ్డికి స్పష్టమైన అవగాహన ఉంది. పీసీసీ చీఫ్ గా హైకమాండ్ ఎంపిక చేసిన సమయంలో కోమటిరెడ్డి బ్రదర్స్ ఎన్ని విమర్శలు చేసినా రేవంత్ ఎదురుదాడి చేయలేదు. వారు క్షమాపణలు అడిగితే చెప్పారు. రాజగోపాల్ రెడ్డి మళ్లీ పార్టీలోకి వస్తానంటే... చిన్న అభ్యంతరం వ్యక్తం చేయలేదు. అలాగే.. బహిరంగంగా ఏ సీనియర్ నేతనూ ఆయన వ్యతిరేకించలేదు. కానీ తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని.. ఆ సీనియర్లే.. రేవంత్ పై గుర్రుగా ఉన్నారు. ఆరోపణలు చేశారు. అయితే రేవంత్ రెడ్డి మాత్రం తనకు ఇచ్చిన బాధ్యతల్ని పక్కాగా నిర్వహించారు. పార్టీని అధికారంలోకి తేవడానికి ఏం చేయాలో అన్నీ చేశారు. ఇవన్నీ గమనించి వీరంతా రేవంత్‌కు మద్దతుగా నిలవడంతో పాటు, కాంగ్రెస్ మంచి పాలన అందించిందనే పేరు తెచ్చుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే వీరికి మన్నన దక్కుతుంది. లేకుంటే చరిత్రహీనులు అవుతారు.



## మంత్రులకు శాఖల కేటాయింపు..

సీఎం రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖతోపాటు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధితోపాటు ఇతరులకు కేటాయించని శాఖలన్నీ ఉండనున్నాయి. అదేవిధంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖ కేటాయించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీటిపారుదల, సీఏడీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లై, దామోదర్ రాజనర్సింహాకు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇండస్ట్రీస్, కామర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవన్యూ, హౌసింగ్, సమాచార శాఖ, పొన్నం ప్రభాకర్‌కు రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ, కొండా సురేఖకు ఎన్విరాన్‌మెంట్, అటవీశాఖ, దేవాదాయ శాఖలు, అనసూయ సీతక్కకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశుసంక్షేమ శాఖలు, తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయ, చేనేత శాఖ, మార్కెటింగ్ కో-ఆపరేషన్, జూపల్లి కృష్ణారావుకు ఎక్సైజ్ శాఖ, పర్యాటక సాంస్కృతిక శాఖలను కేటాయించారు.

# ఫిర్యాదులు చేయండి..
# తక్షణమే స్పందిస్తాం

### వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, క్రైం :** శాంతి భద్రతలతోపాటు ఇతరత్రా ఎద్దైన ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించడంతో పాటు తగు చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలతో పాటు ప్రజలు పోలీస్ కమిషనర్‌కు మరింత సులువుగా తమ ఫిర్యాదులను అందజేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే తమ ఫిర్యాదులను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని సెంట్రల్ కంప్లయింట్ సెల్ విభాగంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. అలాగే ఫిర్యాదుదారులు 8712685061, 8712685070 నంబర్లకు ఫోన్ ద్వారాగాని లేదా వాట్సప్, cccwarangal99@gmail.com మెయిల్ ద్వారా కుడా తెలుపొచ్చన్నారు. వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే తగు చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపోందించడం జరిగిందన్నారు. అదే విధంగా సీపీని నేరుగా కలిసి ఫిర్యాదులు అందజేయాలనుకునేవారు ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు తమ ఫిర్యాదులను అందజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అయితే సీపీకి ప్రత్యక్షంగా అందజేసే ఫిర్యాదు దారులు ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో అమ ఫిర్యాదును అందజేయాల్సి ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.



## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని గుండ్ల సింగారంలో శనివారం అయ్యప్ప మాలధారులకు తాటికొండ సత్యనారాయణ కుటుంబం, వారి శిష్యులు ఆధ్వర్యంలో అయ్యప్పలకు (భిక్ష) అన్నదానం ఏర్పాటు చేశారు. దాదాపు 150 మంది అయ్యప్ప మాలధారులు ఈ అన్నదానంలో పాల్గొని భిక్షను స్వీకరించి వారి కుటుంబాని ఆశీర్వదించారు. ఈ కార్యమంలో కన్నె స్వామి కుమార్ , కత్తి స్వామి రామ కృష్ణ, రాజు, గంట స్వామి జ్ఞానేశ్వర్, గురు స్వాములు శ్రవణ్ కుమార్, అరుణ్ కుమార్, శివ కుమార్, అయ్యప్పలు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరం




**వరంగల్ వాయిస్, పరకాల :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రం లో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహాకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, డా.టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, సాగర్, పవన్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు పిడుగు అనిల్, సుమంత్, విశ్వంత్, శ్రీనివాస్, వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు 16వ డివిజన్ ధర్మారానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభిమాని గట్టికొప్పుల అశోక్ భార్య రాధిక గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మరణించారు. దీంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అంతరం ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపిక అందిచారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమీటీ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్, మాజీ ఎంపీటీసీ మేడిశెట్టి రాజయ్య, బొల్లం విద్యాసాగర్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కొమ్ముల భిక్షపతి, బిర్రు బాబు, దుపాకి సామేల్, కొమ్ముల మల్లేశం, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె సుదర్శన్, మాణిక్యం, సుధాకర్ ప్రముఖ సినీ డైరెక్టర్ రుద్రారపు సదా, వరంగల్ జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వైస్-చైర్మన్ తుపాకి సంతోష్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జన్ను రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెం సుధాకర్, అంకేశ్వరపు రాజు, పిట్టల అనిల్, గాదె క్రాంతి, వల్లెం సాయి కుమార్, దుపాకి భరద్వాజ్, పోలెబోయిన రాజు, రాహుల్, భానుప్రసాద్, కార్తీక్, తరుణ్, భాస్కర్, కిరణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప పడిపూజ

## అయ్యప్ప భక్తులు భారీగా తరలిరావాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని పెగడపల్లి డబ్బాల క్రాస్ వద్ద గల శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో దాసాంజనేయ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రేపు (ఆదివారం)రెండో మహా పడిపూజ, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు దాసాంజనేయ అయ్యప్ప సేవా సమితి కమిటీ శనివారం తెలిపింది. గత ఏడాది కూడా సామూహికంగా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించామని, ఆనవాయితీగా ఈ ఏడాది కూడా అయ్యప్ప మాలాధారులు, కొంతమంది దాతలు ముందుకువచ్చి రెండో పడిపూజ ఘనంగా నిర్వహించేందుకు సహకరిస్తున్నారని వారు పేర్కొన్నారు. కాబట్టి రేపు ఉదయం అయ్యప్ప రెండో మహ పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలాధారులు పెద్దఎత్తున పాల్గొని, భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి ఆరాధించాలని కోరారు. డిపూజ






అనంతరం మహా అన్నదానం కార్యమం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు దండబోయిన శ్రీకాంత్, అధ్యక్షుడు చాగంటి రాజు, ఉపాధ్యక్షులు గుంటి కమలాకర్, నీలం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శులు సోమ కనకయ్, సీతా గణేష్, కోశాధికారులుగా అనిశెట్టి రజనీకాంత్, చిర్ర ప్రవీణ్ కుమార్ గౌడ్, ఆర్గనైజేషన్ కార్యదర్శులు దుంపల మధు, కొత్త వినయ్ కుమార్, దుబ్యాల శ్రీనాథ్, దుబ్యాల హరికృష్ణ, కనకరాజు, ఆర్గనైజర్లు కొండ గూడూరు రామకృష్ణ, కందారపు రాజు, ఆలేటి శ్రీనివాస్, దొరికిన విజేందర్, కోడిపాక బాబురావు, బైన సంతోష్, దుంపల కృష్ణ, పున్నం జగన్, దుండ అజయ్ వర్మ, ఉప్పుల రాజు పటేల్, గంగ్రతి నిరంజన్ పటేల్ ఉన్నారు.

## టెన్నిస్ క్రీడాకారులకు అభినందనలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో పాల్గొన్న వరంగల్ జిల్లా జట్టును హనుమకొండ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ దస్రు నాయక్ అభినందించారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి పాఠశాల అండర్-14, 17 జరిగాయి. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన ఎం.అక్షయ్( శ్రీనివాస్ గురుకుల్ ), డి.దైవిక్ (వరంగల్ పబ్లిక్ స్కూల్), పి.శ్రీహస్ (శ్రీనివాస్ గురుకుల్), ఎం.అభిరామ్ (ఎస్ఎంఆర్ స్కూల్ ), ఎం.రేయాన్స్ (స్కిల్ స్ట్రోక్ స్కూల్), పి.రిషిక శాన్వి (ప్లాటినం జూబ్లీ హై స్కూల్ ), డి.నిత్య షరూన్ (వరంగల్ పబ్లిక్ స్కూల్ )లను దస్రు నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ పి.వెంకట్, పీఈటీలు డి.రాజు, జి.కిషన్, బి.కైలాస్, డి.వినిల్, ఎం.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంపత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అరూరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా శనివారం వారి స్వగ్రామమైన రాజవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు అరూరి రమేష్, రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుడు, సహచర జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి మృతి వ్యక్తిగతంగా తనను కలచివేసిందన్నారు. పార్టీ కోసం వారు ఎంతో సేవ చేశారని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్టీ పరంగా వారికి అండగా ఉంటామని తెలియజేశారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ నాయక్, మండల రైతు బంధు కోఆర్డినేటర్ యాదగిరి, సర్పంచులు ఫోరం అధ్యక్షుడు సారంగపాణి, ఎంపీటీసీ శ్యామ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ కృష్ణా రెడ్డి, జిల్లా రైతు బంధు మెంబర్ జగన్, జిల్లా నాయకులు సుదర్శన్, రాజు, శ్రీనివాస్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

# మహనీయుల ఆశయాలను కొనసాగిస్తున్న సీఎం రేవంత్

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో శనివారం ఎస్ డీఎల్ సీ ప్రాంగణంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలకు, పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పిస్తూ, ఆచార్యులు గాదె సమ్మయ్య, ఆచార్యులు ఎల్పీ రాజకుమార్ రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన దృశ్య సీఎం రేవంత్ రెడ్డికి అభినందలు తెలిపారు. పరిపాలన ప్రారంభంలోనే ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం, అందిస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో అతి ప్రాముఖ్యంగా దాగి ఉన్న గూఢమైన పరమార్థం భారత దేశంలో ఏ రాజకీయ నాయకుడైన అణగారిన వర్గాల వెనుకబడిన జాతుల అభ్యున్నతి కోసం, ఆయా రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ ఇచ్చిన మాట మీద కట్టుబడి ఆచరణలో అమలుచేస్తున్నారని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి సమస్యలను పరిష్కరించే తీరు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన తలపించే విధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గర్వపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిజ్ఞానవంతుల తరపున రాష్ట్ర సామాన్య ప్రజలకు జరుగుతున్న న్యాయం పట్ల అభినందనలను వ్యక్తపరుస్తూ, ఆచార్య గాదే సమ్మయ్య, ఆచార్య ఎల్పీ రాజ్ కుమార్ విద్యార్థుల సమక్షంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ




సందర్భంగా ఆచార్యులు ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి భవనాన్ని ప్రజాభవనంగా మార్చి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ పరిపాలన ఉండబోతుందని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సామాన్య ప్రజలకు సంకేతాలు ఇచ్చారన్నారు. ప్రజా దర్బార్ వేదికను పూలే సమావేశా హాలుగా మార్చి, మహాత్ముని ఆలోచన విధానానికి అనుగుణంగా ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు, ప్రజా దర్బార్ లో ఉత్పన్నమయ్య సమస్యల పట్ల, సత్వర పరిష్కారం చేపడతామని హామీ దిశగా నూతన ప్రభుత్వ పాలన కొనసాగడం అత్యంత గౌరవప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు గాదే సమ్మయ్య, ఆచార్యులు ఎల్పీ రాజకుమార్ తో పాటు విద్యార్థులు స్ఫూర్తి, వినయ్ కుమార్, సరిత, గోపాల్, శ్వేత, హంపి, శ్రీజ పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన అమ్మ సోనియా గాంధీ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ మాట్లాడుతూ 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారు. దేశ సమగ్రత గురించి తన ప్రాణాలు విడిచింది ఆమె అత్త, దేశంలో ఉగ్ర వాదులను అరికట్టే క్రమంలో తన ప్రాణాలు విడిచిన భర్త రాజీవ్ గాంధీ, అలాంటి కుటుంబంలోంచి వచ్చిన సోనియా గాంధీ రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా ఆమె ప్రధాన మంత్రి పదవీ చేపట్టకుండా తృణప్రాయంగా వదిలేసిన మహనీయురాలని కొనియాడారు. యూపీఏ, జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సమాచార హక్కు చట్టాల అమలులో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఆమె నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ 2009లో సారస్వత ఎన్నికల్లో గెలిచి, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్,



కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, ఏఐయూడబ్ల్యూసీ కమిటి అధ్యక్షురాలు గుంటి స్వప్న, టీపీసీసీ మైనారిటీ డిపార్టుమెంటు ప్రధాన కార్యదర్శి రహీమున్నిస్సా బేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఏ.శివాజీ, గాండ్ల స్రవంతి, ఎస్.కుమార్ యాదవ్, టి.సుధాకర్, మొహమ్మద్ జాఫర్, షేక్ అజ్గర్, వల్లపు రమేష్, కే.ప్రదీప్, ఎస్.రవి ప్రసాద్, పోగుల సంతోష్, అన్వేశ్వరపు సురేందర్, తడక సుమన్, కే.ప్రదీప్, నాయకులు బొంత సారంగం, బాలు నాయక్, నల్ల సత్యనారాయణ, టీపీసీసీ ఎస్టీ డిపార్టుమెంటు కన్వీనర్ రాయరపు సాంబయ్య, సాయిరాం యాదవ్, విజ్జి, జి.సురేందర్, జి.యాదగిరి, పి.బుచ్చిరెడ్డి, కట్ట రఘుపాల్ రెడ్డి, ఏదులాపురం లక్ష్మణ్, గౌసే, అజహర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వంగరలో సోనియా పుట్టిన రోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని వంగర గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉప అధ్యక్షుడు చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరామెజు మొండయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు, సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, ఆవుల రాజయ్య, మారం సతీష్, కాల్వ కుమార్, కాల్వ సంపత్, కాల్వ రాజు, మర్రి రాజు, రవి, శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో..



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపూర్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీని అన్నారు నాలుగు కోట్ల మంది ప్రజల స్వప్నం సహకారం చేసిన తల్లి సోనియాగాంధీ అని తెలిపారు. మండలంలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున మండల కేంద్రానికి తరలి వచ్చారని . సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. సోనియా గాంధీకి కానుకగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు గౌడ్, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, మండల పార్టీ నాయకులు వీరం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగలి సామెల్, ఏరుకొండ రవి గౌడ్, రేవూరి జలంధర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బయ్య తిరుపతి, కటాక్షపూర్ సర్పంచ్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ మైదాన్‌లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ లో కాంగ్రెస్ పార్టీ యూత్ ఈసంపెల్లి మహేష్, జేసీ రవీందర్ అధ్వర్యంలో తెలంగాణ ప్రదాత సోనియా గాంధి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల ప్రకాష్ విచ్చేసి కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళ అధ్యక్షురాలు నారగొని స్వప్న, మురళి గౌడ్ పాలాభిషేకం చేయటం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి గిరి పుష్ప పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసంపెల్లి అబ్రహం, ఇనుముల బాబురావు, జన్ను రోహన్, జన్ను థామస్, జన్ను ఆరోగ్యం, జన్ను మల్లేశం, 12వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు నీరజ, దాసరి రాజేష్, కూచన రవి, రమేష్, మొగిలి, రంజిత్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, కొండా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి 60ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ, యూపీఏ ప్రభుత్వ హయాంలో రెండుసార్లు ప్రధానమంత్రి పదవీ అవకాశం లభించిన తను పదవీని తీసుకోకుండా ఇతరులను ప్రధానమంత్రి చేసిన త్యాగశీలి ఆమె అని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రపంచంలోనే శక్తివంతమైన మహిళగా పేరుగాంచిన నాయకురాలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో వారు ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేయబడి పేదల జీవితాల్లో వెలుగులో నింపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకొడపాక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మండల నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, బాసని శంకర్, మారేపల్లి బుజ్జి, శాయంపేట పట్టణ గ్రామ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవిపాల్, రాజు, నిమ్మల రమేష్, రఫీ, హైదర్, మామిడిపల్లి సాంబయ్య, కుమారస్వామి, కట్టయ్య, పత్తి శీను, రాజేందర్, శ్రీనివాస్, చంద్రమౌళి, జగన్, మోర శ్రీను, కుమారస్వామి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మడికొండ చౌరస్తాలో..



**వరంగల్ వాయిస్, కాజీపేట :** మండలంలోని మడికొండ చౌరస్తాలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాజీపేట మండల అధ్యక్షుడు తొట్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి నమీండ్ల శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ ఆమె సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, సోనియమ్మ మాట ఇస్తే ఖచ్చితంగా నెరవేరుస్తుందని తెలియజేశారు. నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, చేయూత పథకంలో భాగంగా రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ఈ రెండు పథకాలు శనివారం నుంచి తక్షణమే అమల్లోకి వస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పొరేటర్లు వస్కుల శంకర్, బైరి లింగమూర్తి, కాజీపేట మండల మహిళా నాయకురాలు నీలం రజిని వేణు యాదవ్, మెట్టుగుట్ట మాజీ చైర్మన్ కుర్ల మోహన్, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, సీపీఐ నాయకులు శంకర్, ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ యాదవ్, అర్జున్, అమర్నాథ్, జ్యోతి, దువ్వ విజయ్, చిన్న కుమార్, శీను, శివ నాగరాజ్, భాస్కర్, భిక్షపతి, వెంకటస్వామి, అప్పి, చంటి, రమేష్, సంపత్ రెడ్డి, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## అదాలత్ సెంటర్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ 78వ పుట్టినరోజు వేడుకను శనివారం హనుమకొండ అదాలత్ గేటు ముందు కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి సంబరాలు చేశారు. అనంతరం తొలిసారిగా నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు తోట రాజ్ కుమార్, నల్ల మహాత్మా, జగన్ మోహన్ రెడ్డి, శామంతుల శ్రీనివాస్, సిద్ధం యుగేందర్, పోషిని రవీందర్, వేముల రమేష్, మాడ సృజన్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జంక్షన్ లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక సర్దార్ సర్వాయి పాపన్న జంక్షన్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 56వ డివిజన్ ప్రజల పక్షాన తెలంగాణ తల్లి సోనియమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కొడపాక నంద, ఇమ్మడి ఈశ్వర్, బొట్ల రాజు,అఖిల్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అంబరగొండ రజని, మోర, ఇందిర, స్వప్న, సబిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో ..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా నగరంలోని గోపాలపురం సర్దార్ సర్వాయి పాపన్న జంక్షన్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దూలం క్రాంతి కుమార్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ 60ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన అమ్మ సోనియమ్మ అని సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూలం సదానందం, కోన హరిబాబు, దూలం అనిల్, సుమన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని పూజలు



**వరంగల్ వాయిస్. హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ ఐదో డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో క్షేమంగా యశోద హాస్పిటల్ నుంచి వచ్చి ప్రజా సేవలో పాల్గొనాలని వినాయక నగర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిర్ర శ్రవణ్, కుమార్ రెడ్డి, వెంకటేష్, రాజశేఖర్, సూర్యనారాయణ, అశోక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణకు బాటలు వేసిన సోనియమ్మ

### కాంగ్రెస్ నేత జంగా రాఘవ రెడ్డి



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపే బంగారు తెలంగాణకు బాటలు వేసిన తల్లి సోనియమ్మ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగా రాఘవ రెడ్డి అన్నారు. శనివారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా హంటర్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో రాఘవ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో ఇలా గెలిచి అలా ఎన్నికల హామీల అమలు షురూ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం ఉంటుందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద అక్షరాల పది లక్షలు పెంచడం సంతోషం గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభం



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీముల్లో భాగంగా పెద్దమాడురు గ్రామంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. మహిళా సోదరీమణులు అందరూ ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు రుద్రోజు భాస్కరాచారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజన్, రెడ్డి రాజుల రమేష్, మామిండ్ల రమేష్, బోనగిరి నరసింహులు, గోడిశాల చిన్న సోమయ్య, మానుపాటి బుగ్గయ్య, కన్న యాదగిరి, మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబసభ్యులు, సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రిని కలిసిన సంపంగి లయన్స్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన మంత్రిగా భాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ బాబును సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీల చైర్మన్ లయన్ రమేష్ సంపంగి, సీఈఓ లయన్ సురేష్ సంపంగి మర్యాద పూర్వకంగా కలిసి గోమాత విగ్రహాన్ని అందించి పుష్ప గుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవకులమంటూ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన ప్రజల్లో బలంగా వెళ్లిందన్నారు. సంపంగి సంస్థ నుంచి రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రకటించారు. నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేస్తున్న సంపంగి సంస్థకు పార్టీ అండగా ఉంటుందని శ్రీధర్ బాబు అన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కోసం మేము సైతం అంటూ శనివారం రాంబోజి గూడెం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెండ్లి సోమిరెడ్డి, పరిదల భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గౌని శ్రీనివాస్, మొలుగూరి సంతోష్, పెండ్లి చిన్న మల్లారెడ్డి, పెండ్లి ప్రభాకర్, పెండ్లి యాదయ్య, సింగిరెడ్డి యాదిరెడ్డి, సింగిరెడ్డి యాదయ్య, పెండ్లి కరుణాకర్, నకిరెడ్డి పాపయ్య, కిష్టయ్య, అనుముల యాదయ్య, నాగయ్య, శ్రీనివాస్, రాంపల్లి వెంకన్న, ఇల్లెందుల ఇంద్రుడు, ధరావత్ శక్రు భాను, సంతోష్, భూక్య హనుమంతు, మధు, రాంపల్లి, వెంకన్న, గౌని సోమయ్య , గుర్రం కొండయ్య, సింగిరెడ్డి కొమురయ్య, సింగిరెడ్డి యాకయ్య, భూక్య కిషన్, భూక్య రవిలు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో ఇనుముల యాదగిరి, పెండ్లి శ్రీనివాస్, ఉపనూత్తుల భాస్కర్, కొండయ్య, మేడ బాపు, పుప్పాల శ్రీధర్, మొలుగూరి శ్రీను, గౌని శ్రీను, రాంపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బస్సులలో శనివారం నుంచి మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ మున్నా అన్నారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్ సర్వీస్ లో మహిళలకు ఉచిత ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించడం హైదరాబాదులో నడిచే సిటీ ఆర్డినరీ మెట్రో ఎక్స్ ప్రెస్ లోనూ ఉచిత ప్రయాణాలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం, మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినులు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం అభినందనీయమని తెలిపారు.అదేవిధంగా కొత్తగా కొలువుతీరిన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన విధంగానే దివ్యాంగులకు కూడా అన్ని రకాల బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని మొహమ్మద్ మున్నా కోరారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ.4016పెన్షన్ తో పాటు అనేక కార్యక్రమాలు చేపట్టి వారి ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఆరు లక్షల మంది దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని వీరికి ఇప్పటికే 50 శాతం రాయితీతో బస్ పాస్ సౌకర్యం ఉందని, వీరికి కూడా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించినట్లయితే దివ్యాంగులు మరింత ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. మహిళలతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ఎన్నికల మేనిఫెస్టోలో 36వ పేజీలో పొందుపరిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేయడం జరిగిందని మహమ్మద్ మున్నా ఒక ప్రకటనలో తెలిపారు.

## కాజీపేట చౌరస్తాలో...



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేట చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి, తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం 62, 63వ డివిజన్ల కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీరజాలి మాట్లాడుతూ సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ప్రజా ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులుగా ప్రమాణ స్వీకారం చేసిన పవిత్ర క్షణం అని, ఎన్నికల ముందు చెప్పిన ఆరు గ్యారెంటీలను, గెలవగానే అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. నేటి నుంచితెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 10 లక్షల వరకు పెంపు అమలు హర్షనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, రావుల సదానందం, ఎండీ అంకుష్, పీఏసీఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య యాదవ్, ఆరూరి సాంబయ్య, దువ్వ రాజులు, పాలడుగుల ఆంజనేయులు, కుమార్, బోంద్యాల్, ప్రశాంత్, రమేష్, అశోక్, శివరాం, అక్తర్, చోటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, డివిజన్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ..



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం కేయూ మొదటి గేటు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సహకారం చేసిన సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను విజయవంతం చేసిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజల తరఫున పాదాభివందనాలని పేర్కొన్నారు. దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి యూత్ కాంగ్రెస్ విద్యార్థులు ముందుండి సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టె కుమారస్వామి, మీర్, ఇమ్రాన్, మహమ్మద్, అజ్మత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా, వినయ్ కుమార్, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాదాసి శివకుమార్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు షంషీర్ బేగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర, సునీల్ కుమార్, భూక్య, మనితేజ, ధరావత్ మహేష్, లకావత్ గోపీచంద్, వంగాల వర్షిత్, కేయూ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలు బడికి పోవాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** బడి ఈడు పిల్లలు బడికి పోవాలని బీసీఐ ప్రాజెక్టు మేనేజర్ ప్రియాంక రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లి, సాదనపల్లీ గ్రామాలలో మొనొక్రోటోఫాస్, ట్రైజోఫస్, కర్బందిజమ్ లాంటి విషపూరితమైన పురుగుమందులను పంట పొలాల్లో పిచికారి చేయకూడదని ప్రజ్వల్ ఎఫ్ పీసీఎల్ ద్వారా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని నిషేధించడం జరిగిందని రైతులకు బీసీఐ ప్రాజెక్టు మేనేజర్ ఎన్.ప్రియాంక రెడ్డి కోరారు. బడి ఈడు పిల్లలు బడికి పోవాలని, విద్యతో పాటు ఆటలు ఆడుకోవాలని, పనిలోకి వెళ్లకూడదని కోరారు. అలాగే చిన్నపిల్లలు పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు చేనులో ఉండకూడదని, పురుగుమందు పిచికారికి, డబ్బాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు . గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు పురుగు మందు పిచికారి సమయంలో పంట పొలాలకు వెళ్లకూడదన్నారు. విషపూరితమైన పురుగు మందు అవశేషాలు పంటచేల్లో ఉండి వీరిపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతు సోదరులు గమనించాలని కోరారు. 15 నుంచి 18 సంవత్సరాల వయసుగల విద్యార్థిని విద్యార్థులు పురుగుమందు పిచికారి సమయంలో ఆ ప్రాంతానికి వెళ్లరాదని, నేటి బాలలే రేపటి పౌరులని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేయుటకు పెద్దలు పనికి, పిల్లలు బడికి వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వెంకటేష్, మిట్టపల్లి రమేష్, దోబిలి రామారావు, మిట్టపల్లి సతీష్, లావుడియా గణేష్, పాక ఐలయ్య, ముత్యం ఎర్రన్న, కట్ల సాంబయ్య, ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు దొడ్డిపాక రవి, చందర్, షేక్ గౌస్, మనోహర్, పోతు సునీల్, తరాల తిరుపతి, కుక్కల కల్పన, పోరండ్ల భానుమతి, ఏదుల హిమబిందు, పల్నాటి రాంబాబు, ప్రశాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని 55వ డివిజన్ అధ్యక్షుడు సంఘాల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు పథకాలకు శ్రీకారం చుట్టి అమల్లోకి తెచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బూర సారంగపాణి గౌడ్, డివిజన్ నాయకులు గడ్డం శివరాం, బూర శ్రీకాంత్ గౌడ్, ఆకుల కుమార్, డివిజన్ కార్యదర్శి సంఘాల పరమేష్, గ్రామ అధ్యక్షులు మార్క రాజు, చిట్టిబాబు, గోపరబోయిన కొమురయ్య, యువజన నాయకులు సంఘాల రాజు, వంశీ, నవీన్, అఖిల్, ప్రశాంత్, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేగొండ ఉమ్మడి మండలాలలో..



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఉమ్మడి మండల కేంద్రంలో శనివారం అధ్యక్షుడు ఇప్పకాల నరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద అధ్యక్షుడు నరసయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు చేయగా పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొనగా కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారని ఉమ్మడి మండల అధ్యక్షులు నరసయ్య, ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సూరం వీరేందర్, గుటోజు కిష్టయ్యలు అన్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేసి స్వీట్స్ ఒకరికొకరు తినిపించుకొని ప్రయాణికులకు, ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బండారి కవిత దేవేందర్, ఎంపీటీసీ సూర సుధాకర్, నాయకులు మేకల భిక్షపతి, పత్తి తిరుపతి, మాజీ సర్పంచులు నాంసాని రాంబాబు, క్యాతం సదయ్య, బొజ్జం రవి, ముప్పోజు వీర చంద్రం, ఓబీసీ నాయకులు పొనుగంటి వీరబ్రహ్మ, బొల్లెపల్లి చంద్రమౌళి గౌడ్, మేకల భిక్షపతి, బోట్ల సుధాకర్, కోలపాక సాంబయ్య, సిలువేరు సాంబయ్య, కోలపాక ప్రసంగి, మాజీ ఎంపీటీసీ పట్టెం శంకర్, మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గండి తిరుపతి గౌడ్, ఓడ్డాల రాజు, ఎడ్ల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సోనియా రుణం తీర్చుకున్న తెలంగాణ ప్రజలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని వెలికట్ట గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం దొడ్డ వినయ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను వెలికట్ట నడిబొడ్డున కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ మాట తప్పకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏర్పడిన తెలంగాణ కేసీఆర్ చేతిలో బంది అయ్యిందని, బందీ అయిన తెలంగాణను విద్యార్థులు, మేధావులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు యావత్ తెలంగాణ ప్రజానీకం కేసీఆర్ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించారని తెలిపారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మొదటగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, బాలికలకు ట్రాంజెండర్స్ ఉచిత ప్రయాణం హామీచ, ఆరోగ్యశ్రీ కింద రూ.5 లక్షల నుండి 10లక్షల వరకు పెంచి పేదలకు నేడు అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ యాకన్న, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పబ్బల రాము, కనుకుట్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులు వీరమనేని రమేష్, యూత్ అధ్యక్షులు అన్నపురపు వెంకన్న గౌడ్, బందు వెంకన్న, బందు రాహుల్, బందు కిషోర్, యూత్ నాయకులు గొల్లపెల్లి మహేష్ పాల్గొన్నారు.

## దేవరుప్పులలో...



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం దేవరుప్పుల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీతారాంపురం గ్రామంలో సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా గ్రామ సర్పంచి రాజుల రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరికెల రతన్ ఆధ్వర్యంలో సీతారాంపురం ప్రేమ సదన్ అనాథ వృద్ధ శరణాలయంలో పండ్లు పంపిణీ, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు సర్జన్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, సీనియర్ నాయకులు ఓడపల్లి రవీందర్, దేవర అనిల్, కాడబోయిన వెంకన్న, మాసంపల్లి మహేందర్ దరావత్ శీను, రెడ్డి రాజుల రమేష్ , రతన్, ఉప్పుల ప్రకాష్, కొంగరి ఉమేష్, చింత నిఖిల్, కడారి అంజయ్య , బట్ట అబ్బయ్య, బాషిపాక అనిల్, చింత ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇనుగాల శ్రీధర్ జన్మదినం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 స్టేట్ జనరల్ సెక్రటరీ ఇనగాల శ్రీధర్ జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యూనియన్ హనుమకొండ రూరల్, టౌన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఏం శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, ఉమేష్ లు ఆయనకు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీధర్ కార్మికుల పక్షపాతిగా వ్యవహరిస్తూ కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడే గొప్ప నాయకుడు శ్రీధర్ అని కొనియాడారు. కార్మికులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందు వరుసలో నిలబడి యాజమాన్యాలతో కొట్లాడి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తారని తెలిపారు.

# తెలంగాణకు తల్లి సోనియా గాంధీ

### కాంగ్రెస్ నేత బుర్ర దేవేందర్ గౌడ్



**వరంగల్ వాయిస్, పరకాల :** జాతీయ కాంగ్రెస్ నాయకురాలు తెలంగాణ తల్లి సోనియా గాంధీజన్మదిన వేడుకలను పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం నడికూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇవ్వడంతోనే ఈరోజు తెలంగాణ సస్యశ్యామలంగా ఉందని గుర్తు చేశారు. సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు మరోసారి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టి ఆమెను గౌరవించినందుకు తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాలహాల్ రావు, గ్రామ అధ్యక్షుడు తల్లా నవీన్, యూత్ మండల యూత్ అధ్యక్షుడు ఆప్పం కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బోగం కమల, నడికూడ గ్రామ ప్రధాన కార్యదర్శి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ యుగేంధర్, మండల నాయకులూ ప్రతాప్ రెడ్డి, రాజేశ్వర రావు, రవీందర్ రావు, సదానందం, వివిధ గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నటిగా నా ఆకలి తీర్చింది ..

సినిమాలమీద సినిమాలు సైన్ చేసుకుంటూ, విజయాలపై విజయాలు సాధిస్తూ టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది రష్మిక. ప్రస్తుతం ఆమె నటించిన ‘యానిమల్’ ఓ సంచలనం. అందులో రష్మిక నటన గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటివరకూ గ్లామర్ డాల్‌గా మాత్రమే అలరించిన నేషనల్ క్రష్.. తొలిసారి అభినయతారగా కూడా అలరించిందంటూ విమర్శకులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక రష్మిక నటిస్తున్న సినిమాల విషయానికొస్తే.. ‘పుష్ప-2’ షూటింగ్ ప్రస్తుతం జరుగుతున్నది. అందులో ‘శ్రీవల్లి’గా మరోసారి మురిపించనున్నది రష్మిక. మరోవైపు గీతా ఆర్ట్స్ నిర్మిస్తున్న ‘ది గర్ల్‌ఫ్రెండ్’ ఉండనే ఉంది. త్వరలో మరో సినిమా ఎనౌన్స్‌మెంట్ కూడా రానుంది. ఈ విధంగా శరవేగంగా సినిమాలు చేసుకుంటూ ముందుకెళు_న్నది రష్మిక. తాను చేయబోతున్న పాత్రలు, సినిమాల గురించి ఇటీవల రష్మిక మాట్లాడుతూ ‘అవకాశాలు వస్తున్నాయి కదా అని ఏ సినిమా పడితే ఆ సినిమా చేయను. కథ నచ్చాలి. పాత్ర నచ్చాలి. పనిచేసే వ్యక్తులు నచ్చాలి. ఆ తర్వాతే రెమ్యునరేషన్. నా అదృష్టం బావుంది. మంచి సినిమాలు వస్తున్నాయి. ముఖ్యంగా ‘యానిమల్’ సినిమా ఇచ్చిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. నటిగా నా ఆకలి తీర్చిన సినిమా అది’ అని చెప్పుకొచ్చింది రష్మిక.



## ఆయన ప్రత్యేకమైన వ్యక్తి ..

అభిమానులతోపాటు నేను కూడా ‘గుంటూరు కారం’ సినిమాకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అందరి ఎదురుచూపులకూ సరైన సమాధానం ఇచ్చే సినిమా ‘గుంటూరుకారం’ అని అందాలభామ మీనాక్షిచౌదరి అంటున్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ‘గుంటూరుకారం’ సినిమా గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. ‘సూపర్‌స్టార్‌తో సినిమా ఛాన్స్ రాగానే నా ఆనందానికి అవధులు లేవు. తొలిరోజు చాలా టెన్షన్ పడ్డాను. పైగా ఫస్ట్‌డే ఫస్ట్ షాట్ ఆయనతోనే చేశాను. నా భయాన్ని గమనించి, ‘ఎందుకు టెన్షన్ పడుతున్నావు. కూల్‌గా ఉండు.. కావాలంటే కాసేపు టైమ్ తీస్కో.. ఏం కాదు..’ అంటూ ధైర్యం చెప్పారు. స్నేహపూర్వకమైన ఆయన ప్రవర్తన నాలో భయాన్ని పోగొట్టేసింది. నిజంగా మహేశ్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఆయన ఫ్యామిలీపర్సన్. మంచి వ్యక్తి.. ప్రత్యేకమైన వ్యక్తి. ప్రతిఒక్కరినీ గౌరవిస్తారు. అందుకే ఆ స్థాయిలో ఉన్నారు’ అంటూ పొగడ్తలతో ముంచెత్తింది మీనాక్షి చౌదరి. ‘గుంటూరుకారం’ సంక్రాంతికి విడుదల కానున్న విషయం తెలిసిందే.




## రామ్‌చరణ్‌కు పాప్ గోల్డెన్ అవార్డ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపు దక్కింది. అమెరికాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పాప్ గోల్డెన్ అవార్డ్స్‌లో రామ్ చరణ్‌కు గోల్డెన్ బాలీవుడ్ యాక్టర్ అవార్డు దక్కింది. ఈ విషయాన్ని పాప్ గోల్డెన్ కమిటీ అధికారికంగా వెల్లడించింది. ఇక ఈ అవార్డు కోసం రామ్ చరణ్‌తో పాటు అదా శర్మ, విషెస్ బన్సల్, అర్జున్ మాథుర్, షారుఖ్ ఖాన్, దీపికా పదుకొనే, రిద్ధి డోగ్రా, రాశి ఖన్నా.. నామినేషన్స్ దక్కించుకోగా చరణ్‌ని ఈ అవార్డు వరించింది. ఇక ఆర్ఆర్ఆర్ సినిమాలో చరణ్ యాక్టింగ్‌కు నేషనల్ అవార్డు వస్తుందని మెగా అభిమానులు భావించారు. కానీ రామ్ చరణ్ నటనకి జాతీయ పురస్కారం దక్కలేదు. దీంతో మెగాపవర్ స్టార్ అభిమానులంతా బాధ పడ్డారు. అయితే తాజాగా ఈ వార్త విని ఫ్యాన్స్ తెగ సంబరాలు చేసుకుంటున్నారు.

## ఇది హాలీవుడ్‌నా... బాలీవుడ్‌నా?

విక్రమ్ వేద చిత్రం తర్వాత హృతిక్ రోషన్ నటిస్తున్న కొత్త సినిమా ఫైటర్. దీపికా పదుకుణే, అనీల్ కపూర్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం జనవరి 25న రిపబ్లిక్ డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వయాకామ్ 18 స్టూడియోస్ -మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్త నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ కు మంచి ఆదరణ లభించగా ఈ రోజు(శుక్రవారం) సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. మన దేశం నుంచి ఫస్ట్ టైం ఎవియేషన్ జానర్‌లో రూపొందుతున్న ఈఫైటర్ సినిమా టీజర్ ను చూస్తే హాలీవుడ్ టాప్ స్టార్ టామ్ క్రూజ్ నటించిన బ్లాక్ బస్టర్ సినిమా టాప్ గన్ తరహాలో రూపొందించి నట్లుగా తెలుస్తోంది. ఇందులోని యాక్షన్ సన్నివేశాలు, ఆ సినిమా రీతిలోనే హై టెక్నికల్ స్టాండర్డ్స్ తో చిత్రీకరించినట్టు తెలుస్తున్నది. మమ్మల్ని పట్టుకోవాలంటే మీరు వేగంగా ఉండాలి అంటూ ఒకటి రెండు డైలాగ్స్, తో కట్ చేసిన ఈ టీజర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నది.










# ఆర్టీసీ బస్సుల్లో.. మహిళలకు ఉచిత ప్రయాణం

**జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్లు**

**హర్షం వ్యక్తం చేసిన పలువురు**

**వరంగల్ వాయిస్, నెట్ వర్క్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని శనివారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా అన్ని జల్లా కేంద్రాల్లో స్థానిక కలెక్టర్లు ప్రారంభించారు. మహాలక్ష్మి పేరుతో పిలిచే ఈ పథకాన్ని వరంగల్ ఎంజీఎం సెంటర్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలసి వరంగల్ బస్ స్టాండ్ వరకు ప్రయాణించారు. మహిళలతోపాటు కలెక్టర్ కూడా జీరో టికెట్ ను తీసుకున్నారు. త్వరలో ప్రభుత్వం 'మహాలక్ష్మి స్మార్ట్ కార్డ్' అందించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, టీఎస్ ఆర్ టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను కుమార్, డీఎం ఆర్టీసీ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమకొండలో..

తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించి మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ తీసుకువచ్చిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను హనుమకొండ జిల్లాలో శనివారం నుంచి అమలవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్) ఆవరణలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ఆమె ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకం జీరో టికెట్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆర్టీసీ అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి.సాంబశివరావు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం మాధవరావు, ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీనివాస్, డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్ కుమార్, ఆర్టీసీ అధికారులు, వైద్యాధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## జనగామలో..

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వద్ద జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, ఆర్టీసీ డీఎం జోత్స్న, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ములుగులో..

అన్ని స్పెషాలిటీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహాలక్ష్మి కార్యక్రమాలను ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్థానిక జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.వేణుగోపాల్, డీఎం హెచ్ ఓ అప్పయ్య, డీఎం.సురేష్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో..

ఆర్టీసీ బస్సుల్లో బాలికలకు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం భద్రతకు చిహ్నంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శివప్రసాద్, రవాణాశాఖ అధికారి వెంకన్న, డీఈఓ రామారావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, సీడీపీఓ దేబోరా, స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో..

భూపాలపల్లి లోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. మహాలక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించడంతోపాటు బస్ లో ఆయన ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మధుసూదన్, ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి నారాయణ, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మహిళా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మ దీవెనలతో తెలంగాణ అభివృద్ధి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రజల కష్టాలను చూసి చలించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ దీవెనలతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వరంగల్ న్యాయవాదులు ముద్దాసిర్ అహ్మద్, ఎడవెల్లి సత్యనారయణ, నూనావత్ రమేష్, సాయిని నరేందర్, చింత నిఖిల్ కుమార్ లు అన్నారు. జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా శనివారం వరంగల్ కోర్టు ప్రధాన గేటు ఎదుట కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రాష్ట్రం అభివృద్ధికి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. మహిళలకు, విద్యార్థులకు, జూనియర్ న్యాయవాదులకు, ఉద్యమకారులకు మేలు చేసే పథకాలే కాకుండా నిరుద్యోగుల అభ్యున్నతికి పాటుపడే పథకాలతో త్యాగధనులు కలలుగన్న



తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అనిల్, మారేడు శ్రీనాథ్, రాజారాంరెడ్డి, అశోక్, ఉద్యమకారులు తెలంగాణ కొమరయ్య, సంపత్ పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వనభోజనాలు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు పూజలతోపాటు వనభోజములు చేయడంద్వారా సకల పాపాలు తొలగిపోతాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శనివారం డివిజన్ లోని మంకీ ఫుడ్ కోర్ట్ లో శాంభవి మహిళ సంక్షేమ మండలి, ఆదర్శ కాలనీ ప్రాంత మహిళలతో కలిసి ఉసిరి చెట్టుకు బొట్లు పెట్టి అలంకరించి దీపం వెలిగించి పువ్వులు, పండ్లు నైవేద్యం సమర్పించి విష్ణుమూర్తిని తలుచుకొంటు పాటలు పాడారు. కార్తీక మాసంలో మహిళలు ఎంతో పవిత్రంగా ఉండి పూజలు చేయడం వలన పాపాలు తొలగిపోతాయని విష్ణుమూర్తి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉంటారన్నారు. అనంతరం భక్తులందరూ సామూహిక భోజనములు చేశారు. ఈ కార్యక్రమంలో శాంభవి మహిళా మండలి ప్రతినిధులు మాడిశెట్టి కవిత, బక్కి రమాదేవి, శేంకేశి రాధిక, శేర్ల అమరావతి, అడుప కవిత, కనుగంటి పద్మ, ఇటికాల సంధ్యారాణి, మిట్టపేల్లి రమ, శంకేశి రమ, సీహెచ్.కళావతి, బి.సుజాత, ఇమ్మడిశెట్టి రమాదేవి, గుర్రాల శోభ, దామర కొండ శ్రీలత, ఇటికాల సురేందర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలపై చర్చించండి

## ఎంపీకి గ్రామీణ తపాల ఉద్యోగుల వినతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను పార్లమెంటులో చర్చించాలని కోరుతూ శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్ కు హనుమకొండ గ్రామీణ తపాల ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు మేలు చేసేలా నియమించిన కమలేష్ చంద్ర కమిటీలోని అనుకూల సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూడాలని హనుమకొండ పోస్టల్ డివిజన్ గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు కోరారు. కమలేష్ చంద్ర జీడీఎస్ కమిటీ ఇచ్చిన అనుకూల సిఫార్సులను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం, తపాలాశాఖ నిర్లక్ష్యవైఖరిని అవలంభిస్తున్న విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెల్లారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు కనీస వేతనం, కనీస సౌకర్యాలు కల్పించడం కేంద్రప్రభుత్వం, తపాలశాఖ బాధ్యత అన్నారు.

# పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దు

**కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**వరంల్ వాయిస్, తొర్రూరు :** బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని, అన్నివేళలా అందుబాటులో ఉంటూ, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో పాలకుర్తి, కొడకండ్ల, పెద్దవంగర, తొర్రూరు, రాయపర్తి మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎర్రబెల్లి పాల్గొని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన అందించిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. రాజకీయాలలో గెలుపొటములు సహజమన్నారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నానని ప్రకటించారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులోనే ఉంటానని, వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com